ఈస్ట్ కోస్ట్ రైల్వేజోన్ జెడ్ఆర్యుసీసీ మెంబర్‌గా శ్రీనివాస్ రౌళో

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని జాడుపూడి ఆర్ఎస్ కు చెందిన టీడీపీ సీనియర్ నేత శ్రీనివాస్ రౌళో (రంగ)ను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ జెడ్ఆర్యుసీసీ మెంబర్ గా ఎంపిక చేసి రైల్వే అధికారులు నుండి ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. కష్టకాలంలో కూడా పార్టీలో ఉండి ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీకి సేవలు చేసినందుకుగాను శ్రీనివాస్ రౌళో అర్హుడని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కింజారపు రామ్మోహన్‌నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ కు శ్రీనివాస్ రౌళో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీనివాస్ రౌళో కు ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ జెడ్ఆర్యుసీసీ మెంబర్ గా ఎంపిక కావడం పట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పొందల కృష్ణారావు,బెందాళం రమేష్, సంతోష్ కుమార్ పట్నాయక్, సిపాన వెంకటరమణ, బాసుదేవ్ రౌళో, మణి చంద్ర ప్రకాష్,భీమా రావు రౌళో, బెందాళం తిరుమల కుమార్, లోల్ల శ్రీనివాసరావు, పుల్లట రాజు, రఘుపాత్రని శ్రీనివాసరావు పట్నాయక్ తోపాటు పలువురు కూటమి నేతలు అభినందనలు తెలియజేశారు.

హరిపురంలో యుటిఎఫ్ జిల్లా విద్య వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభలు

విశాలాంధ్ర - మందస : మండలం హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ఈనెల 24, 25న రెండు రోజులపాటు యుటిఎఫ్ జిల్లా విద్యా వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభలు జరుగుతాయని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ కిషోర్ కుమార్ తెలిపారు. శుక్రవారం మందస మండల శాఖ అధ్యక్షులు జగదీష్ బడిత్య అధ్యక్షతన నిర్వహించిన జిల్లా యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా విద్య వైజ్ఞానిక స్వర్ణోత్సవ మహాసభలను నిర్వహించేందుకు జిల్లా ,రాష్ట్ర శాఖలో ఆమోదం తెలిపినట్లు ప్రకటించారు. నిర్వహణ బాధ్యత వహిస్తున్న యుటిఎఫ్ మందస మండల శాఖకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. జిల్లా నలుమూలల నుండి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరవుతున్న విద్య వైజ్ఞానిక మహాసభలకు యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు ,పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, విద్యావేత్తలు ఉపాధ్యాయ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై దిశా నిర్దేశం చేస్తూ ఆమోదం పొందిన పలు తీర్మానాలు ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎల్ బాబురావు, బి శ్రీరామ్మూర్తి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర మాట్లాడుతూ స్వర్ణోత్సవ మహాసభలు ఉపాధ్యాయుల్లో చైతన్యం నింపడంతో పాటు విద్యాభివృద్ధికి దోహదకారిగా ఉండేటట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సన్నాహక సమావేశంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.వైకుంఠ రావు, కోశాధికారి బి రవికుమార్ జిల్లా కార్యదర్శి గున్న రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు, అకడమిక్ సెల్ కన్వీనర్, కో కన్వీనర్లు ఎల్‌వి చలం, కె.మాధవరావు, పూర్వపు జిల్లా కార్యదర్శులు ఆర్ పరమేశ్వర రావు, కె రమేష్, మందస, పలాస శాఖల ప్రధాన కార్యదర్శులు దాసరి ఈశ్వరరావు, ఎస్ వి రమణ, సిద్దేశ్వర రావు, ఆపోటా నాయకులు అరుణ్ కుమార్ పాడి,సహాధ్యక్షులు గంట గోపాలకృష్ణ, ప్రియాంక మహారాణా, మహిళా కన్వీనర్ ఎస్.పద్మ సుందర్, సీనియర్ నాయకులు పి. కొండలరావు, కె. సోమేశ్వరరావు నిర్వహణకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీనియర్ యుటిఎఫ్ నాయకులు జె.సోమేశ్వరరావు, ఎల్.రాజారావు, కె.శ్రీనివాసరావు, రామారావు, జి.రమణబాబు, ఎం.శివకేశవరావు, బాల అర్జున పాత్ర, టి.గంగారావు, టి.సోమేశ్వరరావు, ఎస్. శ్రీహర్ష ఆర్.గోవింద్, కె.లెనిన్ బాబు, డి.కిరణ్, జి. చంద్రశేఖర్, టి.రాంప్రసాద్, ప్రవీణ్ కుమార్ ప్రధాన్, పి. జగన్మోహన్రావు, టి.జయరాం తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి జీ తెలుగు సింగింగ్ షో సరిగమప సీజన్ 16

విశాలాంధ్ర/ శ్రీకాకుళం : తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న మ్యూజికల్ రియాలిటీ షో సరిగమప సీజన్ 16 నవంబర్ 10 నుండి ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటల నుంచి 10 గంటల వరకు జీ తెలుగులో ప్రసారం కానుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ సీజన్కి సంగీత దిగ్గజాలు కోటి, ఎస్పీ శైలజ, కాసర్ల శ్యామ్తో ఈ సీజన్ ఉత్తేజకరమైన ప్రదర్శనలు, మనసును హత్తుకునే పాటలతో సంగీత ప్రియులకు మరింత వినోదం పంచబోతోందన్నారు. ప్రతి కంటెస్టెంట్ తమ ఆకట్టుకునే ప్రదర్శనలతో తెలుగు ప్రేక్షకులకు ఫేవరెట్గా మారుతున్నారన్నారు. ఔత్సాహిక గాయకులు తదుపరి సింగింగ్ సెన్సేషన్ టైటిల్ కోసం పోటీ పడుతుండటంతో థ్రిల్లింగ్ కాంపిటీషన్లు, మరచిపోలేని క్షణాలను అందిస్తూ ప్రతి వీకెండ్ను మరింత స్పెషల్ చేస్తోందన్నారు. ఆదివారం అంతులేని వినోదం అందించే ఉద్దేశంతో జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రసార సమయాన్ని మరింత పెంచిందన్నారు. శ్రోతల మనసును తాకే సంగీతంతోపాటు చక్కని వినోదం అందించే లక్ష్యంతో వస్తున్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ప్రతి ఆదివారం రాత్రి 8:30 గంటలకు, తప్పక చూడలన్నారు.

ఆర్డీవో కార్యాలయం నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర - పలాస : పలాస రెవెన్యూ డివిజన్ కార్యాలయం నూతన భవన నిర్మాణానికి సంబంధించి శుక్రవారం ఆర్డీవో జీ.వెంకటేశ్వర రావు ప్రభుత్వ స్థలమును పరిశీలించారు. వైసీపీ ప్రభుత్వంలో నూతనంగా ఏర్పాటైన పలాస రెవెన్యూ డివిజన్ కార్యాలయమును తాత్కాలికంగా తహశీల్దార్ కార్యాలయం సమీపంలో గల డుమా కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. అయితే అన్ని హంగులతో నూతన కార్యాలయం నిర్మించేందుకు పలాస మండల పరిషత్ కార్యాలయం పక్కన గల స్థలమును పలాస తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తితో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలాస మండల సర్వేయర్ గిరి, మున్సిపాలిటీ సర్వేయర్ నాగేశ్వరరావులతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు కింద పడి బాలుడు మృతి

విశాలాంధ్ర - కంచిలి : కంచిలి మండలం ముండల గ్రామంలో శుక్రవారం ఉదయం ఆర్టీసీ బస్సు వెనుక చక్రం కింద ప్రమాదవశాత్తు పడి రెండేళ్ల బాలుడు మృతి చెందాడు. కెబి నౌగాం నుంచి కంచిలి వస్తున్న ఆర్టీసీ బస్సు ముండల గ్రామాన్ని దాటుతున్న సమయంలో ఇంటిలో ఆడుకుంటున్న దివ్యాన్స్ ప్రధాన్ బస్సు వెనుక చక్రం కింద పడి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. బాలుడు తండ్రి వసంత ప్రధాన్ ఉపాధి కోసం ఇతర దేశంలో ఉన్నాడు. తల్లి సంగీత చౌదరి ప్రస్తుతం తన తల్లి ఇంటి వద్ద ఇద్దరి పిల్లలతో కలిసి ఉంటుంది. ఈ ఘటనపై కంచిలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి : శ్రీకాకుళం రెండవ పట్టణ సిఐ ఈశ్వరరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని శ్రీకాకుళం రెండవ పట్టణ ఇన్స్పెక్టర్ పి ఈశ్వరరావు విద్యార్థులకు సూచించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీకాకుళం పట్టణంలో ఒకటవ పట్టణ పరిధిలో దమ్మల వీధిలో ఎస్ఐ రామారావు, రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గొంటివిధిలో సిఐ ఈశ్వరరావు మహిళ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ చంద్ర కళ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు పట్టణంలోని పలు వార్డు ప్రజలకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు సైబర్ నేరాలు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనే అంశాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో పలు పోలీసు స్టేషన్ పరిధిలో మాదక ద్రవ్యాలు వినియోగం వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాలపై పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పోలీసు స్టేషన్ పరిధిలో ఎస్సై, సిఐలు సిబ్బంది వారి పరిధిలో గల గ్రామాల్లో, ప్రధాన కూడళ్లలో ప్రజలతో మమేకమై ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేరాలు, వివిధ రకాలైన సైబర్ మోసాలపై తెలియజేస్తూ తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించి, మాదక ద్రవ్యాలు వినియోగానికి దూరంగా ఉండాలని చెడు వ్యసనాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కోరారు. విద్యార్థులు సత్ప్రవర్తనతో నడుచుకొని ఉన్నత విద్యను అభ్యసించి మంచి ఉద్యోగ అవకాశాలు సంపాదించి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.

బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - నందిగాం : సహకార సంఘం బ్యాంకుల సేవలను రైతులు వినియోగించు కోవాలని జిల్లా సహకార సంఘ బ్యాంకు జనరల్ మేనేజర్ బనవలింగం అన్నారు. మండలం దిమిలాడ పీఏసీఎస్ ఆవరణలో శుక్రవారం రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. బ్యాంకు సేవలను రైతులు వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగా రైతన్నలు బ్యాంకుల్లో డిపాజిట్లను చేయాలని వాటికి తగిన భద్రతను కల్పిస్తామని పేర్కొన్నారు. సీఈవో పోలాకి శ్రీనుబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల తెదేపా నేతలు పినకాన అజయ్ కుమార్, మల్ల బాలకృష్ణ, బ్యాంకు సిబ్బంది, దుర్గాప్రసాద్, రవి కిషోర్ రవికుమార్, త్రివేణి, గిరి, పలువురు రైతులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో 'పద్మావతి' విదార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - నరసన్నపేట : భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి 99వ జన్మదిన వేడుకల్లో భాగంగా జిల్లా స్థాయిలో రాష్ట్ర సత్య సాయి సంస్థల నిర్వహణలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో స్థానిక పద్మావతి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చారు. కళాశాలకు చెందిన కోమల్ మాధవి ద్వితీయ స్థానం కైవసం చేసుకోగా, నరసన్నపేట సత్యసాయి సమితి స్థాయిలో వి. హేమలత, కే.మేనక విజేతలుగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి సేవా సంస్థల, నరసన్నపేట జోనల్ కన్వీనర్, వి.వి.ఎస్.ఎన్.మూర్తి, కళాశాల డైరెక్టర్, సిహెచ్.దుర్గాప్రసాద్, సత్య సాయి మహిళ సేవాదళ్ కో-ఆర్డినేటర్, అమ్మాయమ్మ, సమితి కన్వీనర్, ఎం.ఎల్.నాయుడు, ఆర్.అప్పలస్వామి విజేతలను అభినందించారు.

దాలినాయుడును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ధర్మాన

విశాలాంధ్ర - నరసన్నపేట : పిఏసియస్ మాజీ అధ్యక్షులు, పొన్నాన దాలినాయుడును శుక్రవారం రాత్రి వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్ పరామర్శించారు. గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యానికి గురైన దాలినాయుడు హైదరాబాద్‌లో చికిత్స పొందిన అనంతరం ఆరోగ్యం కుదుట పడటంతో కృష్ణదాస్ ఆయనకు పరామర్శించి, అనారోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, ఆరంగి మురళీధర్, మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, చిన్న బొరిగివలస పంచాయితీ సర్పంచ్, పొన్నాన ప్రసాద్, వైసిపి నాయకులు, పొన్నాన దాలినాయుడు, పాగోటి భరద్వాజ్, బుద్ధల రాజశేఖర్, పాపారావు పాల్గొన్నారు.

అర్బన్ రీ సర్వే పునః ప్రారంభం
మున్సిపల్ కమిషనర్ రామారావు

విశాలాంధ్ర - పలాస : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశం మేరకు పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్బన్ రీ సర్వే ప్రాజెక్ట్ పునః ప్రారంభిస్తున్నామని కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సర్వేకు సంబంధించి సచివాలయ అడ్మిన్స్, ప్లానింగ్, విఆర్వోస్, ఎమిటిస్, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మీ సర్వే ప్రాజెక్టును సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘానికి సంబంధించి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పోలేరులో సిమెంట్ రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర - కంచిలి : కంచిలి మండలం పోలేరు పంచాయతీ కొండపోలేరు గ్రామంలో గురువారం సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఉపాధి హామీ పథకం నిధులతో రహదారి నిర్మాణం చేపట్టినట్లు టీడీపీ నాయకుడు మాదిన రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలి

ఏపీ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు, సీతారాం

విశాలాంధ్ర - నరసన్నపేట : కార్తీక, మార్గశిర మాసాల్లో బాల్య వివాహాలు జరిగే అవకాశ ముస్నట్లు వివిధ అంచనాలు తెలియ చేస్తున్నందున ఈ రెండు నెలల్లో అధికారులు డేగ కళ్ళతో పర్యవేక్షణ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు, గొండు సీతారాం అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక మండల పరిషత్ సమావేశ మందరంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల హక్కుల సంరక్షణ విభాగాలు సంయుక్తంగా బాల్య వివాహాలు నిర్మూలనలో అధికారుల పాత్రపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమీషన్ సభ్యులు, సీతారాం మాట్లాడుతూ నవంబర్, డిసెంబర్ నెలల్లో బాల్య వివాహాలు జరగకుండా అన్ని ప్రభుత్వ శాఖాధికారులు సమన్వయంతో పనిచేయాలని, బాల్య వివాహాల చట్టం, శిక్షలు, అపరాధ రుసుములుపై పెద్ద ఎత్తున ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. బాల్య వివాహాలు జరుగుతున్న సమాచారం అందిన తరువాత వాటిని అరికట్టడానికి నిస్సహాయత వ్యక్తం చేసిన ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పైన చట్టపరమైన క్రిమినల్ కేసుల నమోదుకు జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలుకు ఆదేశాలు జారీ చేసేందుకు తమ కమీషన్ సిద్ధంగా ఉందని తెలిపారు. బాల్య వివాహాలుపై ఏపిఎస్‌సిపిసిఆర్ 2018 జిమెయిల్ డాట్ కామ్ ఫిర్యాదులు అందిస్తే సత్వర చర్యలు చేపడతామని అన్నారు. అనంతరం ఐసిడియస్, సిడిపివో, కె.నాగమణి మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖాధికారుల సమన్వయంతో బాల్య వివాహాలు జరగకుండా కళాజాతలు, జాతలు, పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విస్తృత స్థాయి అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణాధికారి, వెంకటరమణ, ఎంపిడివో, బి.మధుసూధనరావు, ఎంఈవో, యు.శాంతారావు, అసిస్టెంట్ లేబర్ అఫీసర్, వి.జయశంకర్, ఎస్.ఐ, సిహెచ్.దురాప్రసాద్, ప్రతినిధులు, మెట్ట మల్లేశ్వర రావు, కె.శ్రీనివాసరావు, ఎం.వాసుదేవకుమార్, ఐసిడియస్ సూపర్‌వైజర్లు, పి.సోమేశ్వరి, నిర్మల, దుర్గ, రమణమ్మ, శ్రీదేవి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ జీవితంలో చెరగని ముద్ర ఎల్‌ఎల్ దాస్ ది

విశాలాంధ్ర - జలుమూరు : రాజకీయాలంటే నిస్వార్థ ప్రజా సేవ ప్రజా సంక్షేమం కాపాడడం అనే లక్ష్యంతో ఏర్పడిన రాజ్యాంగాన్ని మనసా వాంఛాకర్మణా ఆనాడు పాలించే నేతలు రుజువు చేశారు ఎన్నో ఉన్నత పదవులు చేపట్టిన ఉండడానికి సరైన నివాస గృహం ఆనందం ఆర్భాటాలు లేని నేతలుగా మిగిలిపోయారు నేటికి ప్రజల గుండెల్లో అటు చరిత్ర పుటలలో నిలిచిపోయారు. ఎన్నో ఉద్యమాలు చేసి స్వాతంత్ర పోరాటాల్లో గాంధీకి బాసటగా నిలిచి ఉత్తరాంధ్ర జిల్లాల నుండి నేనున్నాను అనే ధైర్యంతో బాల్యంలో స్వాతంత్ర ఉద్యమాల్లో పాల్గొన్న మహాధీరుడు యోధుడు దివంగత లుకలాపు లక్షణ దాస్ ఆయన ఉమ్మడి రాష్ట్రంలో అనేక క్యాబినెట్ పదవులు చేపట్టిన కాలం కలిసి పోయేవరకు సామాన్యుడిగా నిస్వార్థ ప్రజా సేవకుడిగా మిగిలిపోయారు శ్రీకాకుళం జిల్లా సారవకోట మండలం కొమ్ము సర్వేపల్లి అనే ఒక మారుమూల గ్రామములో 1914 జూన్ 5వ తారీఖున జన్మించిన దాస్ కలకత్తాలో రైల్వే ఉద్యోగిగా బాధ్యతలు చేపడుతూ ఆనాటి కాలంలో అప్పుడు స్వాతంత్ర పోరాటాల వైపు మనసు మళ్లీ ఉద్యోగాలకు స్వస్తి పలికి గాంధీ బాటలో ఉప్పు సత్యాగ్రహం ఉద్యమాన్ని చేపట్టిన మహా నేతగా నిలిచారు స్వాతంత్రం వచ్చేనాటికి 33 సంవత్సరాల యువకుడిగా ఉన్న దాస్ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో టంగుటూరు ప్రకాష్ పంతులు ముఖ్యమంత్రిగా మంత్రి స్థానాన్ని సంపాదించారు సారవకోట సమితి అధ్యక్షులుగా పొందూరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఉమ్మడి రాష్ట్రంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా అనేక పదవులు చేపట్టి ఉన్నతమైన స్థానంలో ఉన్న మరణించిన వరకు సామాన్యుడిగా తిరిగినటువంటి ఆయనకు కనీసం శ్రీకాకుళం జిల్లాలో గాని సారవకోట మండలాల్లో గాని ఒక విగ్రహాన్ని కూడా స్థాపించలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొంది అటువంటి చరిత్ర కలిగినటువంటి నేతలను ప్రస్తుత నేతలు గుర్తించి భావితరాల రాజకీయ చరిత్రకు నిదర్శనంగా కార్యక్రమం చేపట్టాలని పలువురు కోరుతున్నారు ఆయన తండ్రి లోకలాబ్ సూర్యనారాయణ నాయుడు సర్పంచ్ గా సమితి అధ్యక్షులుగా పని చేశారని తల్లి మహాలక్ష్మి అని గ్రామస్తులు తెలిపారు. ఆయన స్వాతంత్ర రాకపూర్వమే పర్లాకిమిడి మహారాజ ఆస్థాన డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేశారు భార్య మాజీ శాసనసభ్యులు డీసీసీ అధ్యక్షులు దివంగత డోల సీతారాముల నాయుడు సోదరి కావడం విశేషం అంతటి మహోన్నతమైన వ్యక్తి భావితరాలకు గుర్తించే విధంగా నేతలు ఆయన కోసం కనీస విగ్రహ ఏర్పాటు ఇతర కార్యక్రమాలను చేపడితే బాగుంటుందని పలు ప్రాంత ప్రజలు కోరుతున్నారు. నాటి రాజకీయాలకు నేటి రాజకీయాలకు ఎంతో వ్యత్యాసం ఉందని చెప్పక తప్పదని పలువురు బాహాటంగా అంటున్నారు

ముఖ్యంగా ఆయన స్వగ్రామం హరిచంద్రపురం నియోజకవర్గం దివంగత కింజరాపు ఎర్రమనాయుడు పాలించిన కొమ్ము సరిగా పల్ గ్రామం కావడం విశేషం పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా సమితి కేంద్రం సార్వకోటలో విశాఖ గ్రామీణ బ్యాంక్ గిరిజన వసతి గృహం నియోజకవర్గ కేంద్రం నరసన్నపేటలో బీసీ బాలికల వసంత గృహం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పలువురు అంటున్నారు. దేశాన్ని పాలించి ప్రపంచంలో చరిత్ర కలిగిన దేశ ప్రధాని దివంగతి ఇందిరా గాంధీతో లోకలాపు లక్ష్మణ దాసుకు ఎంతో స్నేహ సంబంధాలు ఉండేవని నాటి నేతలు తెలిపారు.

మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : మాదక ద్రవ్యాలవైపు పోవద్దని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్. సన్యాసి నాయుడు అన్నారు. శ్రీ శివానీ ఇంజనీరింగ్ కళాశాల (చిలకపాలెం)లో మాదక ద్రవ్యాల వినియోగంపై నష్టాలపై అవగాహన కార్యక్రమా న్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలను, ఇబ్బంద లను వివరించారు. కలలను సాకారం చేసుకునేలా చదువుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జిలు ఎ.రాము. యు. మాధురి, తేజ చక్రవర్తి, ఎ.విజయ్కుమార్, కె.రాణి, ప్యానెల్ అడ్వకేట్ జి.ఇందిరాప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైశ్రీ నివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీటీ చంద్రశేఖర్, యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉద్దానం కిడ్నీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి
సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల

విశాలాంధ్ర - పలాస : రెండు దశాబ్దాలుగా ఉద్దా నంలో కిడ్నీ వ్యాధి ప్రబలి ఈ ప్రాంతంలో సుమారు 40,000 మంది కిడ్నీ బాధి తులు మృత్యువాత పడ్డారని వాటి రూపుమాపాలని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పలాస సూది కొండ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఉద్దానంలో జనం పిట్టల రాలుతున్న పాలకవర్గాలకు కనబడడం లేదని మాధవరావు ప్రశ్నించారు రాష్ట్రాన్ని పాలించిన వైసీపీ టిడిపి ఆనాటి కాంగ్రెస్ పాలకులు ముగ్గురు కిడ్నీ బాధితుల సమస్యపై నిర్లక్ష్యంగా వ్యవహరించాలని మండిపడ్డారు. కిడ్నీ వ్యాధి మూలాలు శోధించడానికి పరిశోధన కేంద్రం పేరుతో ఏర్పాటు చేసిన ఆసుపత్రి సాధారణ వైద్యంకు పరిమితమైందని, పరిశోధన శాస్త్రవేత్తలు లేరని, దానికి ప్రత్యేకమైన బడ్జెట్ లేదన్నారు. ఉద్దాన ప్రాంతంలో గత 20 ఏళ్లగా ఈ వ్యాధి గల కారణాలేంటి అనేది స్పష్టంగా ప్రకటన చేయలేదని, విశ్లేషణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధి మూలాల సాధన పైన ప్రభుత్వం దృష్టి పెట్టాలని తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. డయాలసిస్ లు, పెన్షన్ల ద్వారా ఏమి ఉపయోగం ఉండదని కొంత ఊరట ఉంటే ఉండవచ్చునని అన్నారు. భవిష్యత్ తరాలను కాపాడుకోవడానికి గ్రామాల్లో భయాందోళన లేకుండా ఉండటానికి, ప్రజలు ఆర్థిక పరిస్థితి మెరుగు పడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో భారత్ కార్మిక సంఘాల సమైక్య జిల్లా కన్వీనర్ జుత్తు వీర స్వామి అఖిల భారత రైతు సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు మామిడి భీమారావు జిల్లా నాయకురాలు టి.సరస్వతి ఐఎఫ్‌టియు నాయకులు పతివాడ షణ్ముఖరావు ఆనంద్ బెహరా పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా చదువుకోవాలి

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ప్రణాళికాబద్ధంగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని అన్నారు. వర్సిటీలో ఆంగ్ల విభాగం శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎంపిక చేసుకున్న సబ్జెక్ట్ తో పాటు కంప్యూటర్ విజ్ఞానం, సమకాలీన అంశాలపై పట్టు సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ బి.అడ్డయ్య, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. అనూరాధ, ఆంగ్ల విభాగం సమన్వయకర్త డాక్టర్ పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంటు ప్రారంభం... వర్సిటీలో విద్యార్థులు, ఉద్యోగులు సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రం (ఆర్వో ప్లాంట్)ను వీసీ ప్రారం భించారు. నీటిని వృదా చేయొద్దని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

ఎమ్మెల్యేల మహాయజ్ఞ సందర్శన

విశాలాంధ్ర - సోంపేట : ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఈ మండలం అనంతపురం గ్రామంలో జరుగుతున్న శ్రీవేద గాయత్రి మహాయజ్ఞాన్ని శుక్రవారం సందర్శించారు. గ్రామ పెద్దలు ఇరువురు ఎమ్మెల్యేలను స్వాగతం పలికారు. యజ్ఞశాలలో జరుగుతున్న మహాయజ్ఞంలో పాల్గొని యజ్ఞ సామాగ్రిని సమర్పించారు. వీరితో పాటు మండల టీడీపీ అధ్యక్షుడు మద్దిల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్, జీకే నాయుడు తదితరులు హాజరయ్యారు. రెండవ రోజు మహాయజ్ఞానికి చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చారు. భక్తులు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్నప్రసాద వితరణ చేపట్టారు.

నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దుదాం

విశాలాంధ్ర - పోలాకి : నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దాలని వయోజన విద్య పిడి ముద్దాడ వెంకటరమణ తెలిపారు. శుక్రవారం వెలుగు కార్యాలయంలో మండల సమైక్య అధ్యక్షురాలు కొయ్యాన వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో నిరంతర విద్య లైఫ్ లాంగ్ ఎర్నింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరక్షరాశులను అక్షరాస్యులుగా తీర్చేందుకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండలం వారిగా నిరక్షరాశులను గుర్తించి గ్రామాల్లో పదిమందికి ఒక వాలంటరీ అక్షరాస్యత నేర్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ విధంగా మండలంలో 2,120 మంది నిరక్షరాశులను గుర్తించినట్లు ప్రకటించారు. 212 వాలంటీర్లకు శిక్షణ తరగతులు బోర్డుపై నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, కొండలరావు, ఎంఇజి బయలు ముకుందరావు ఎఐ ప్రకాష్ రావు మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

12న బారువలో జాబ్ మేళా

విశాలాంధ్ర - సోంపేట : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధిశాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా ఈ నెల 12వ తేదీన ఈ మండలం బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.రామారావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐటిఐతో పాటు డిగ్రీలో బిఎస్సీ, బిజెడ్‌సి అర్హతలు కలిగిన 18 నుంచి 26 ఏళ్ల మధ్య వయస్సు గల యువతకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. విద్యార్హత ధృవపత్రాలు, ఫోటోలు, బయోడేటాతో హాజరు కావాలని కోరారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - నందిగాం : మండలం నందిగాం పంచాయతీ పెంటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన తాటి పోలమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్ట శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి విగ్రహాల వద్ద యజ్ఞాలు యాగాలు జరిపి ముహూర్తలతో చల్ల చందనం చేసి విగ్రహాలను ప్రతిష్ఠించారు. మధ్యాహ్నం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమం జరిపించారు.

నేడు పలాసలో సీపీఎం జిల్లా మహాసభలు

విశాలాంధ్ర - మందస : పలాసలో జరిగే సిపిఎం జిల్లా 18వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు సి.హెచ్.అమ్మన్నాయుడు, ఆర్.దిలీప్ కుమార్ పిలుపునిచ్చారు. మహసభలు జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో మందస, హరిపురం, సారంగిపురం, బాహడపల్లి, రట్టి, బేతాళపురం, సువర్ణపురం తదితర గ్రామాలలో ప్రచార జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహసభలు సందర్భంగా నవంబర్ 9న ఉదయం 10 గంటలకు పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ప్రదర్శన అనంతరం కాశీబుగ్గ బస్టాండ్ ఎదురుగా సంత మైదానంలో బహిరంగ సభ జరుగుతుందని, రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ప్రతినిధుల సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు బి.తులసీదాసు ప్రసంగిస్తారని తెలిపారు. జీడి పిక్కలు 80 కేజీల బస్తాకు 16 వేల రూపాయలు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేసారు. పలాసలో నిర్మించిన కిడ్నీ రీసర్చ్ కేంద్రం, ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో డాక్టర్లను, సిబ్బందిని నియమించాలని, అవసరమైన వైద్య పరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్దానం గ్రామాలలో పలాసకు మంచినీటి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కోరారు. ఆఫ్ షోర్ రిజర్వాయర్‌కు సత్వరమే పూర్తిచేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సముద్ర తీర ప్రాంతాల లో కారిడార్లు పేరుతో రైతుల భూములను కార్పొరేట్లకు కట్టబెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. అధిక ధరలతో ఒక వైపు, ఆదాయాలు తరిగిపోయి మరో వైపు సతమతమవున్న ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా 11 వేల కోట్ల రూపాయలు, మరో 6వేల కోట్ల రూపాయలు మొత్తం 17వేల కోట్ల రూపాయాలు ట్రూ అప్ చార్జీల పేరుతో విద్యుత్ భారం వేయడానికి ప్రభుత్వం సిద్ధమవడం దుర్మార్గమన్నారు. చంద్రబాబు ఎన్నికల ముందు విద్యుత్ చార్జీలు పెంచమని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. మోసపూరితమైన ట్రూ అప్ విధానాన్ని రద్దు చేయాలని, మొత్తం 17 వేల కోట్ల రూపాయల ట్రూ అప్ భారాన్ని ఉపసంహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం విశాఖ ప్లాంట్ ప్రయివేటీకరించి అంబానీ అదానీ వంటి స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అప్పగించడానికి తీవ్ర కుట్రలు చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జీడి రైతులు సంఘం కన్వీనర్ తెప్పల.అజయ్ కుమార్, సిపిఎం నాయకులు టి.భాస్కరరావు, ఆర్.దిలీప్ కుమార్, ఎమ్.ధర్మారావు, కళాసీ సంఘం నాయకులు పి.అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ చైర్ పర్సన్‌ను కలిసిన డ్వామా పీడీ

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా పరిషత్తు చైర్పర్సన్ పిరియా విజయ సాయిరామ్ ను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బి.సుధాకర్‌రావు శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆమె క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వివరాలను జడ్పీ చైర్పర్సన్ అడిగి తెలుసుకున్నారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యన్నారాయణ మూర్తి

విశాలాంధ్ర - శ్రీకాకుళం : ఫిబ్రవరి 6, 7, 8, 9 తేదీల్లో శ్రీకాకుళం జిల్లా కేంద్రం లో నిర్వహించనున్న అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) 22వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చెయ్యాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యన్నారాయణ మూర్తి పిలుపునిచ్చారు. స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ లో శుక్రవారం సీపీఐ జిల్లా కార్యవర్గ, సమితి సమావేశాలు నిర్వహించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డోల శంకర రావు అధ్యక్షతన నిర్వహించిన సమితి సమావేశం లో జెవి సత్యన్నారాయణ మూర్తి మాట్లాడుతూ జిల్లాలో మొదటి సారి నిర్వహించ తలపెట్టిన ఈ ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర మహాసభలలో శ్రీకాకుళం జిల్లా యువజన సమస్యల పరిష్కారానికి వేదిక కానుందని, ఈ మహా సభలు జయప్రదం కి ప్రతీ ఒక్కరూ కృషి చెయ్యాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పేదలకు గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల పట్టా తో పాటు నిర్మాణం కి 5 లక్షలు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు సీపీఐ ఆధ్వర్యం లోఈ నెల 18 న అన్ని గ్రామ సచివాలయాల్లో లబ్ధి దారులతో ఇళ్ళ పట్టా కోసం దరఖాస్తులు ఇచ్చే కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు. ఇప్పటి ఇల్లు అవసరం అయ్యే లబ్ధి దారులకు గుర్తించి వారితో దరఖాస్తులు ఇప్పించాలన్నారు. సీపీఐ పార్టీ శత జయంతి ఉత్సవాలను ఘనంగా వాడ వాడలా నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి చొరవ చూపి ప్రజలకు మనం ఉన్నా అనే భరోసా కల్పించాలని, అటు ప్రజా సమస్యల పరిష్కారం తో పాటు ఇటు పార్టీ బలోపేతం కి కృషి చెయ్యాలని కోరారు. ముమ్మందు జరగబోయే ప్రజా ఉద్యమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేసి ప్రజలపక్షాన మన గొంతు వినిపించాలని పార్టీ శ్రేణులకు కోరారు. వాడ వాడలా పార్టీ ని మరింత బలోపేతం చేయాలని కోరారు. అనంతరం దేశ, రాష్ట్ర రాజకీయ పరిణామాలు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమం లో సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకట రమణ, సీపీఐ జిల్లా కార్యవర్గ, సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కురిగాం ఎస్సీ హాస్టల్ తనిఖీ

నిర్వహణపై వైస్ఎంపీపీ లోతుగెడ్డ అసంతృప్తి

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం కురిగాం గ్రామం ఎస్సి హాస్టల్‌నీ వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసి వరప్రసాద్ రావు స్థానిక గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసారు. వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో హాస్టల్‌లో ఎవరు లేకపోవడం హాస్టల్లో పని చేస్తున్న వారి పనితీరు పట్ల లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు అసహనం వ్యక్తం చేశారు. ఆ గ్రామానికి చెందిన గ్రామస్థుల హాస్టల్ సరిగ్గా నడ పట్లేదని దాని వలన నిరుపేద విద్యార్థులకు సరైన సౌక ర్యాలు లేక వారికి అన్యాయం జరుగుతుందని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావుతో పాటు స్థానిక గ్రామస్థులు ఉన్నారు.

పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం రూరల్ : గత వైసీపీ ప్రభుత్వంలో పల్లెలను పూర్తిగా విస్మరించి ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురి చేసిందని, కూటమి ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి కట్టుబడి ఉందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. రూరల్ మండలం పాత్రునివలసలో 52 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను తన సొంత పనులకు వినియోగించుకొని పల్లెల్లో రోడ్లు, డ్రైన్లు, కాలువలు వంటి కనీస సౌకర్యాల మరో మత్తులకు కూడా నిధులు వెచ్చించలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించి ప్రజలకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్టు వివరించారు. ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేస్తూ ఎమ్మెల్యే చేస్తున్నారన్నారు. గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలిపారు. పల్లె పండుగలో గుర్తించిన కార్యక్రమాలకు ఇటీవల శంకుస్థాపన చేయడం జరిగిందని, వాటి పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. వైసిపి పాలనలో ప్రజలు నరకయాతన పడ్డారని ప్రస్తుతం వారిలో ఆనందం కనిపిస్తోందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజల మనల్ని పొందుతున్న కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజలకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.

పోటీతత్వం, మెరుగైన విద్యకు సోపానం

ఎస్.ఎస్.ఆర్ ట్రస్ట్ అధినేత సూరా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : పోటీతత్వం, విద్యార్థులకు మెరుగైన విద్యకు సోపానమని ఎస్.ఎస్.ఆర్ ట్రస్ట్ అధినేత సూరా.శ్రీనివాస రావు అన్నారు. గ్లోబల్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్, కెరియర్ ఫైర్ ఆధ్వర్యంలో జరుగుతున్న బాలల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా స్థానిక పి.ఎన్.కోలనీలో గల న్యూ సెంట్రల్ స్కూల్లో స్పెల్బీ పోటీలు జరిగాయి. ఇందులో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత సూర శ్రీను పోటీలను ప్రారంభించి మాట్లాడుతూ చిన్నారులులో పోటీ తత్వాన్ని పెంచే కార్యక్రమాలను నిర్వహించాలని, విద్యకు ఉపయోగపడే విధంగా విద్యార్థిలకు ఇలాంటి కార్యక్రమాలను చెయ్యటం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. ప్రతీ విద్యార్థి చదువుతో పాటు, ఆట పాటలలో, క్రీడల్లోనూ రాణించి జిల్లా కీర్తిని ఇనుమడింపజేయాలన్నారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. పాఠశాల డైరెక్టర్ పి.శ్రీకాంత్, ముఖ్య అతిథి సూరా శ్రీనివాసరావును గంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ పి.శ్రీకాంత్, స్పెల్బీ నిర్వహించిన షర్మిల, బిహెచ్ఆర్పి స్టేట్ ప్రెసిడెంట్ మణిశర్మ, జ్యోష్ణ స్వరూప్, జాడ సాయి ,సత్య సాయి సింగర్ సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలు స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సిక్కోలు కుర్రాళ్ళు... కొరియాలో మెరిశారు..!!

- నెలరోజుల పాటు తైక్వాండో అంతర్జాతీయ శిక్షణలో జిల్లా క్రీడాకారులు
- స్వదేశానికి రాక.. అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : దేశంలో ఎంతో ప్రాచుర్యం పొందిన క్రికెట్ పేరు చెబితే దానికి ఇంగ్లాండ్ లోని లార్డ్స్ పుట్టినిల్లు అంటారు. అదే ఒలింపిక్ క్రీడ తైక్వాండో కు పుట్టినిల్లు కుక్కివన్. దక్షిణ కొరియాలో ఒక పెద్ద నగరం ఇది. అలాంటి ఈ నగరానికి శ్రీకాకుళం జిల్లా నుంచి ముగ్గురు యువ క్రీడాకారులు నెల రోజులపాటు శిక్షణ పొందేందుకు అర్హత సాధించారు. శ్రీకాకుళం నగరానికి చెందిన కొమర మోహన్ కృష్ణ, కారె మోక్షిత్, కారే సాక్షిత్ గత నెల 11వ తేదీన విశాఖ నుంచి బయలుదేరి గురువారం తిరిగి వారు విశాఖ చేరుకున్నారు. జిల్లా పేరును జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తీసుకెళ్లిన వీరికి ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఘన స్వాగతం పలికింది. జిల్లా వర్ధమాన క్రీడాకారులు విశాఖ ఎయిర్పోర్ట్ కు చేరుకొని తమకు ఆదర్శంగా నిలిచిన ఆ ముగ్గురు క్రీడాకారులకు జేజేలు పలికారు. కుక్కివన్ వరల్డ్ తైక్వాండో హెడ్ క్వార్టర్స్, సౌత్ కొరియాలో శిక్షణ పొందిన పది రోజులకే అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు వరల్డ్ తైక్వాండో న్యూ ప్రెసిడెంట్ గ్రాండ్ మాస్టర్ లీ డాంగ్ సప్ చేతుల మీదుగా కొమర మోహనకృష్ణకు సత్కారం జరిగింది. ఆయనకు ఎంతో అపురూపమైన వరల్డ్ తైక్వాండో చిహ్నంను బహుకరించారు. ఈ అవకాశం దొరకడం క్రీడాకారులకు అందులోనూ భారతీయ క్రీడాకారులకు చాలా అరుదు. ఈ చిహ్నం దక్కడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తారు. అంతర్జాతీయ శిక్షణ అందించిన గ్రాండ్ మాస్టర్ కు ప్రతి దేశంలోనూ తైక్వాండో సన్ ఉంటారు. మన దేశానికి సంబంధించి కొమర మోహనకృష్ణను సన్‌గా స్వీకరించారు. నెలరోజుల పాటు దక్షిణ కొరియాలో శిక్షణ పూర్తి చేసుకుని స్వదేశానికి వచ్చిన ముగ్గురు క్రీడాకా రులకు విశాఖపట్నం ఎయిర్పోర్టులో న్యూ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు గోపాలరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ అచ్చం నాయుడు, రాష్ట్ర ఉష అసోసియేషన్ సహాయ కార్యదర్శి రెడ్డి శివకుమార్, కురిటి తారకరామ, సాయిరాం మురళి, సీనియర్ ప్లేయర్స్ శంకర్, గోపి, నవీన్ స్వాగతించారు. అలాగే జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ధర్మాన కృష్ణ దాస్, మెంటాడ సాంబమూర్తి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ముఖ్య సలహాదారు పి సుందర్రావు మాస్టారు, డి.ఎస్.డి.ఓ శ్రీధర్,పలు క్రీడా సంఘాలు క్రీడాకారులు అభినందించారు. మోహనకృష్ణ తండ్రి తైక్వాండో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కొమర భాస్కరరావును ప్రత్యేకంగా అభినందించారు.

పలాస కిడ్నీ ఆసుపత్రిలో ఫార్మసీ ఆఫీసర్స్ పోస్టులు భర్తీ చేయాలి

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు వినతి

విశాలాంధ్ర - పలాస : పలాస కిడ్నీ ఆసుపత్రి మరియు పరిశోధన కేంద్రంలో ఖాళీగా ఉన్న మూడు ఫార్మసీ ఆఫీసర్స్ మరియు ఒక డైటీయషన్ పోస్ట్ ను భర్తీ చేయాలని ఎన్జీవో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనాల గోపాల్ కోరారు.ఈ మేరకు శుక్రవారం టీడీపీ కార్యాల యంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టుల నియమాలకై రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందని దాని ప్రకారం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. దీనిపై ఎమ్మెల్యే శిరీష సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని గోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేజేటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అర్జీ దారులు సంతృప్తి చెందేలా ఫిర్యాదులు పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి

విశాలాంధ్ర - పలాస : అర్జిదారులు సంతృప్తి చెందేలా ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలని జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ (మీకోసం) కార్యక్రమంలో ప్రజల నుండి 17 వినతులు స్వీకరించారు.ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. కాశీబుగ్గ, పలాస పరిసర ప్రాంత ప్రజలు కోసం ప్రతి శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" లో వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తక్షణమే ఆయా ఫిర్యాదులను సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో (మీ కోసం) ద్వారా 17 ఫిర్యాదులు అందాయి. అందులో సివిల్ అంశాలపై 5, కుటుంబ కలహాలపై 2, పాత ఫిర్యాదులపై 2, మోసపూరితమైనవి అంశాలపై 1, ఇతరత్రా అంశాలపై 7 ఫిర్యాదులు వచ్చాయని పోలీస్ సిబ్బంది తెలిపారు.

ఇళ్ల స్థలాలకై సీపీఐ ఆందోళన విజయవంతం చేయండి

సీపీఐ జిల్లా సమితి సభ్యులు రాంబిల్లి సత్యనారాయణ

విశాలాంధ్ర - పొందూరు : కూటమి సర్కారు ఇచ్చిన హామీలను నెరవేర్చే దశగా పని చేయాలని కోరుతూ పొందూరు మండల భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యులు రాంబిల్లి సత్యనారాయణ కోరారు. స్థానిక మహారాజా మార్కెట్ ఆవరణలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పై విధంగా అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా గ్రామీణ పేదలకు 3 సెంట్లు,పట్టణంలో పేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నవంబర్ 18 వ తేదీన గ్రామ సచివాలయాల ముందు ఆందోళన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. గత వైసిపి పాలనలో ఊరు చివర వల్ల కాటి సమీపంలో పేదలకు నివాసయోగ్యమైన ప్రాంతాల్లో సెంటు స్థలం ఇచ్చి చేతులు దులుపుకున్న వైసీపీ తీరును దియ్యబడుతూ వీరు ధ్వజమెత్తారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లెల్లో పేదలకు మూడు సెంట్లు,పట్టణంలో నివసించే పేదలందరికీ రెండు సెంటు చొప్పున ఇళ్ల స్థలం కేటాయిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ సిపిఐ దాని అనుబంధ సంఘాలైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున చేపట్టే ఉద్యమ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

కిడిమి రోడ్డుకు మోక్షం ఎప్పుడు

ప్రజల ఆందోళన

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోట నుండి చోడసముద్రం మీదగా కిడిమి వెళ్లే రహదారి పూర్తిగా అధ్వానంగా తయారయిందని ఆయా గ్రామ ప్రజలు వాపోతున్నారు. గడచిన నాలుగేళ్లుగా ఈ రహదారి అభివృద్ధి కోసం ఇటు నేతలు అటు అధికారులు కనీసం పట్టించుకోవడంతో మరింత దారుణంగా తయారయిందని ప్రజలంటున్నారు. మండల కేంద్రం సారవకోట నుండి కోటబొమ్మాళి చేరేందుకు అతి తక్కువ దూరంలో కలిగి రహదారిని పాలకులు అధికారులు పరిశీలించి శాశ్వత రహదారిగా ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్మాణం చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

పౌష్టికాహారంతోనే మంచి ఆరోగ్యం



విశాలాంధ్ర - కవిటి : మహిళలు పౌష్టికాహారం తీసుకొని రక్తహీనత బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మండల కూటమి నాయకులు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని ముత్యాలపేట గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోక పోవడంతో గర్భిణులు రక్తహీనతకు గురౌతారన్నారని ఇందు కోసం ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా అందించే పాలు,గుడ్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏడు నెలల కాలం నుండి మూడు సంవత్సరాల వయసు గల పిల్లలకు అలాగే మూడు సంవత్సరాల వయస్సు నుండి ఆరు సంవత్స రాల పిల్లలకు పౌష్టికాహారం అందజేసే ప్రాముఖ్యత గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త పి.మీనా, ఆశా కార్యకర్త డి.చంద్రావతి, కూటమి నాయకులు ఆర్.నారాయణరావు, ఆర్.సీతారామమూర్తి, కే.కృష్ణారావు, పి.జగదీష్, జి.శ్యామలరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నీమస్త్రం పిచికారితో పురుగు గుడ్లు నివారణ

విశాలాంధ్ర - కవిటి : అన్ని రకాల పురుగు గుడ్ల నివారణకి, ఆకు తినే పురుగు నివారణకి నీమస్త్రం తయారీ చేసి పిచికారి చేయడం వల్ల నివారణ సాధ్య పడుతుందని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జ్ తులసయ్య,చిట్టిబాబు అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలో గల గొర్లెపాడు గ్రామం లో ప్రకృతి వ్యవసాయంలో పురుగు గుడ్ల నివారణకి నీమస్త్రం తయారీ చేసే విధానంను గొర్లపాడు యూనిట్ ఖాజూరు గ్రామంలో సుక్క వెంకటమ్మ ఏటీఎం మోడల్లో అన్ని రకాల పురుగు గుడ్ల నివారణకి, ఆకు తినే పురుగు నివారణకి నీమస్త్రం తయారీ కి తక్కువ ఖర్చుతో అవసరమయ్యే 2 కేజీలు ఆవు పేడ,10 లీటర్లు ఆవు మూత్రం,10 కేజీలు వేపాకుల ముద్దను 200 లీటర్లు ఒక డ్రమ్ములో కలుపుకొని ఉదయం, సాయంత్రం కర్ర సహాయంతో సవ్య దిసలో 48 గంటలు కలయబెట్టి పంట పై పిచికారీ చేసుకోవాలని యూనిట్ ఇంచార్జ్ తులశయ్య, చిట్టిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసి ఆర్‌పి.స్వాతి, శ్రీ దేవి, సంతోషి, రైతులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి మృతి

విశాలాంధ్ర - పోలాకి : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొంత కాలంగా పనిచేస్తున్న గేదెల జ్యోతి (48) మృతి చెందారు. ఈమె కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో విశాఖపట్నం ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారి జామున 5:30 నిమిషాలకు విశాఖలో తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వివరాల్లోకి వెళితే ఈమె గతంలో విశాఖపట్నం ఉమెన్స్ కాలేజీలో ఫిజిక్స్ లెక్చరర్‌గా పని చేస్తూ ప్రమోషన్ పై గత మార్చి 15వ తేదీన పోలాకి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్య తలు చేపట్టినట్లు అధ్యాపకులు తెలిపారు. భర్త ప్రసాదరావు కుమార్తె ఉన్నారు. పోలాకి ఫిరియాగ్రహం ఈదుల వలస పలు కళాశాలలో ప్రిన్సిపాల్ ఉపా ధ్యాయులు బృందం సంతాపం ప్రకటించారు.

ప్రతీ ధాన్యం గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- జిల్లాలో 17 నుండి ధాన్యం సేకరణ
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : జిల్లా ఈ నెల 17వ తేదీ నుండి రైతులు పండించే ధాన్యాన్ని సేకరిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లుపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, శాసన సభ్యులతో కలసి శుక్రవారం ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మూడు, నాలుగు నెలలు ఛాలెంజ్ గా తీసుకొని ప్రతీ ధాన్యం గింజ రైతుల నుండి కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ధాన్యం సేకరణ ఒక పద్ధతి, విధానంలో సేకరించాలన్నారు. ఒరిస్సా నుండి ధాన్యం రాకుండా నివారించాలని ఆదేశించారు. గత ఐదు సంవత్సరాలుగా ధాన్యం సేకరణ సక్రమంగా జరుగలేదన్నారు. జిల్లాలో కొన్ని రైస్ మిల్లులను ప్రక్కన పెట్టేవారని, అలాంటి వాటికి తావులేకుండా చూడాలని ఆదేశించారు. ప్రైవేటు ఆర్గనైజేషన్ వారు కొనుగోలు చేస్తే అలాంటి వారు గతంలో వారు ఏ విధంగా సేకరించింది పరిశీలించాలన్నారు. మార్కెటింగ్, పిఎసిఎస్ లు, స్వయం సహాయక సంఘాలు ద్వారా సేకరణకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ కేంద్రాలు ఎన్ని ఉండాలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ అస్తవ్యస్తంగా ఉండకూడదని చెప్పారు. ధాన్యం కొనుగోలుకు నిబంధనలు ఎలాంటి నియమ, నిబంధనలు ఉండవన్నారు. రైతులు ఎక్కడ కావాలంటే అక్కడ విక్రయాలు చేసుకోవచ్చని వెల్లడించారు. గత ఐదు సంవత్సరాలుగా ఏ రైస్ మిల్లు ఎన్ని ధాన్యాన్ని సేకరించిందో ఆ వివరాలను తెలియాలన్నారు. రైతు పండించిన ప్రతీ గింజ ప్రభుత్వం సేకరిస్తుందని చెప్పారు. రీ సైక్లింగ్ చేయాలన్నారు. రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తుందని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వద్ద ఎవరికి ఏ బాధ్యత అప్పగిస్తే ఆ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ధాన్యం తడిగా ఉంటే ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని రైతులను ఆయన కోరారు. మిల్లర్లకు బకాయిలు ఉన్న వివరాలను మంత్రి పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్‌ను అడుగగా బకాయిలు ఉన్నాయని డిఎం వివరించారు. పెండింగులో ఉన్న వివరాలను అందజేయాలని డిఎంను ఆదేశించారు. గొడౌన్స్ ప్రస్తుతం ఎన్ని నిర్మాణాలు పూర్తి అయ్యాయని మంత్రి అడుగగా ప్రస్తుతం పది గొడౌన్స్ పూర్తి చేయడమైనదని హౌసింగ్ పిడి తెలిపారు.

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ ఈ నెల 17 నుండి సేకరిస్తున్నట్లు చెప్పారు. అప్పటికి సిబ్బంది, కొనుగోలు కేంద్రాలు వద్ద ఏర్పాటు చేస్తామన్నారు. రైతులు పండించే ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తామన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ కస్టోడియన్ ఆఫీసర్లు గా సి.యస్ డిటీలను నియమిస్తామన్నారు. ప్రతీ ధాన్యం సేకరణ కేంద్రాలకు కావలసిన సిబ్బందిని నియమించేందుకు చర్యలు చేపడతామన్నారు. పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు 2024-25 ధాన్యం సేకరణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గత ఐదేళ్లలో సేకరించిన వివరాలను ఆయన తెలిపారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు గొండు శంకర్, నడికుదిటి ఈశ్వరరావు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, ఆర్డీఓలు కె. సాయి ప్రత్యూష, కృష్ణ మూర్తి, డి. వెంకటేశ్వరరావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి త్రినాథ స్వామి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరి వర ప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్య కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఆర్టీసీ కేంద్రాల్లో తల్లిపాలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాం!

ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం



విశాలాంధ్ర - నరసన్నపేట : రాష్ట్రంలో అన్ని ఆర్టీసి బస్ స్టేషన్లలో చంటి పిల్లలకు పాటు పట్టేందుకు అన్ని వసతులతో కూడిన ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి, చంద్రబాబునాయుడుకు వివిధ సిఫారుసులు చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ ఛైర్‌పర్సన్, కేసలి అప్పారావు నేతృత్వంలో సిద్ధంగా వున్నట్లు కమీషన్ సభ్యులు, గొండు సీతారాం అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలో ఆర్టీసి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన తల్లిపాల ప్రత్యేక కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం సభ్యులు, సీతారాం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా మొదటిగా శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి, నరసన్నపేట ఆర్టీసి కాంప్లెక్స్‌లలో తల్లిపాల కేంద్రాలు ఏర్పాటు చేయాలని గత నెలలో జిల్లా ప్రజా రవాణ అధికారికి తమ కమీషన్ ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ ఆదేశాలతో యుద్ధప్రాతిపదికన నరసన్నపేట ఆర్టీసి కాంప్లెక్స్‌లో ఈ కేంద్రాన్ని ప్రారంభించటం బాలల హక్కుల విజయంగా భావిస్తున్నామని తెలిపారు. అలాగే జిల్లాతో పాటు రాష్ట్రంలోని బస్ కాంప్లెక్స్‌ల్లో బాలల హక్కులు, బాల కార్మిక చట్టం, బాల్య వివాహాల నిర్మూలన చట్టం, పోక్సో చట్టంతో పాటు మరిన్ని చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలుపై ప్రయాణీకులకు పూర్తి అవగాహన కలిగేలా హోర్డింగ్ బోర్డులు ఏర్పాటు చేసేందుకు వివిధ శాఖలకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్టీసి డిపో మేనేజర్, నక్క శ్రీనివాసరావు, నరసన్నపేట ఐసిడియస్, సిడిపివో, కె.నాగమణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి, వెంకట రమణ, ఎం.ఈ.వో, యు.శాంతరావు, ఆర్టీసి మెకానికల్ సూపరెండెంట్, కె.రామారావు, ఎం.మల్లేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, ఎం.వాసుదేవ కుమార్ పాల్గొన్నారు.

ఈనెల 11న గుండివిల్లిపేటలో మహారుద్రాభిషేకం

విశాలాంధ్ర - నరసన్నపేట : మండలంలోని రావులవలస పంచాయితీ గుండివిల్లిపేట గ్రామంలో సర్వమంగళ కళ్యాణ మండపంలో ఈ నెల 11వ తేదీన ఏకాదశ పార్థివలింగ మహాప్రస్తారములకు అర్చన-మహా రుద్రాభిషేకములు నిర్వహించబడునని నిర్వాహకులు, పంచిరెడ్డి విశ్వనాథం(బుజ్జి) తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో శ్రీ ఉమాసహిత స్వయంభువేశ్వర స్వామి వారి దేవస్థానం ఆవరణలో నిర్వహించే ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. రుద్రాభిషేకంలో పాల్గొనే దంపతులు సంప్రదాయ దుస్తులు ధరించాలని తెలిపారు. ఇతర వివరాలకు సెల్ నెం-9348239996కు సంప్రదించాలని కోరారు.